# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper








సంపుటి : 01 | సంచిక : 124 | ఆదివారం | 17-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


# నీలాంటి వ్యక్తి దొరకడం నా అదృష్టం



టాలీవుడ్ యంగ్ అండ్ బ్యూటీఫుల్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే తన గ్లామర్, క్యూట్ నటనతో కుర్రకారు మనసు దోచుకుంది. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినప్పటికీ, ఆమె క్రేజ్ మాత్రం అస్సలు తగ్గలేదు. ఆ పాపులారిటీతోనే టాలీవుడ్ స్టార్ హీరోల సరసన వరుసగా ఛాన్సులు దక్కించుకుంటూ దూసుకుపోతోంది. అలాగే తమిళ, మలయాళ చిత్రాల్లోనూ నటిస్తోంది. ఇదిలా ఉంటే.. భాగ్యశ్రీ-రామ్ పోతినేని రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. 'ఆంధ్రా కింగ్ తాలూకా' అనే సినిమా షూటింగ్ సమయం నుంచే రామ్, భాగ్యశ్రీల మధ్య ఏదో నడుస్తోందని, వీరిద్దరూ ప్రేమలో పడ్డారంటూ సోషల్ మీడియాలో రకరకాల వార్తలు తెగ వైరల్ అయ్యాయి. వీరిద్దరూ త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారంటూ గాసిప్స్ వినిపించాయి. అయితే ఈ రూమర్లపై అటు రామ్ కానీ, ఇటు భాగ్యశ్రీ కానీ ఎప్పుడూ స్పందించలేదు, సైలెంట్‌గా ఉండిపోయారు.


నేడు (మే 15) హీరో రామ్ పోతినేని పుట్టినరోజు కావడంతో, భాగ్యశ్రీ బోర్సే ఆయనకు విష్ చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్‌తో ఆమె తమ మధ్య ఉన్న బంధంపై ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చేసింది. జీవితంలో మనకు ఎప్పుడూ ఎవరో ఒకరు స్ఫూర్తిగా నిలుస్తూ ఉంటారు. నిన్ను చూసినప్పుడల్లా నాకు అలాగే అనిపిస్తుంది. నీలోని టాలెంట్, ఎనర్జీ చూసి నేను ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటాను. నీలాంటి ఒక గొప్ప వ్యక్తి నా పక్కన మంచి స్నేహితుడిగా ఉన్నందుకు నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాను. థాంక్యూ సో మచ్. ఈ పుట్టినరోజు నుంచి నీ జీవితంలో ఒక సరికొత్త ప్రయాణం మొదలవ్వాలి. ఈ ఏడాది నువ్వు సాధించే విజయాలు.. అడవిలో సింహం గర్జించినట్లు, ప్రపంచం మొత్తం మార్మోగిపోయేలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని రాసుకొచ్చింది. భాగ్యశ్రీ పెట్టిన ఈ పోస్ట్‌తో వీరిద్దరి మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనని క్లియర్ అయిపోయింది. దీంతో గత కొన్ని రోజులుగా వస్తున్న ప్రేమ, అఫైర్ వార్తలకు ఒక్కసారిగా చెక్ పడినట్లయింది.

# పర్సంటేజ్ విధానంపై కమిటీ ఏర్పాటు

## తెలుగు ఫిలిం ఛాంబర్ కీలక నిర్ణయం

తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు మరియు థియేటర్ ఎగ్జిబిటర్ల మధ్య సమస్య తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో తెలుగు తెలంగాణ ఫిలిం ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజ్ విధానంపై కమిటీ ఏర్పాటు చేసింది. 15 మందితో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాతలకు చోటు కల్పించింది. కమిటీలో ఒక్కో విభాగం నుంచి ఐదుగురుని నియమించారు. 2 నెలల్లో నివేదిక ఇవ్వాలని కమిటీకి సూచించారు.


నిర్మాతలు మరియు థియేటర్ ఎగ్జిబిటర్ల మధ్య పర్సంటేజ్ వివాదం తలెత్తడంతో ఈ సమస్యల పరిష్కారానికి తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ రంగంలోకి దిగింది. ఛాంబర్ అధ్యక్షుడు డి.సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఇరు వర్గాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వాడీవేడీగా జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.




# బాలయ్య బర్త్‌డే స్పెషల్


## రీ రిలీజ్ కానున్న ఇండస్ట్రీ హిట్ ఫిలిం

టాలీవుడ్ సీనియర్ స్టార్ నందమూరి బాలకృష్ణ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈయన పుట్టినరోజు వచ్చిందంటే చాలు ఆయన అభిమానుల్లో ఎక్కడలేని సంతోషం నెలకొంటుంది. ఇక ఈ సంవత్సరం బాలయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన నటించిన ఒక ఇండస్ట్రీ హిట్ చిత్రాన్ని రీ-రిలీజ్ చేయనున్నారు. తాజాగా అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. బాలకృష్ణ చాలా సంవత్సరాల క్రితం సమరసింహారెడ్డి అనే సినిమాలో నటించిన విషయం తెలిసిందే. 1999లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.




ఇందులో సిమ్రాన్, సంఘవి, అంజలి జవేరి హీరోయిన్లుగా నటించగా బి. గోపాల్ దర్శకత్వం వహించారు. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సత్యనారాయణమ్మ బ్యానర్‌పై నిర్మించారు. ఆ సమయంలో భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రాన్ని బాలయ్య పుట్టినరోజు సందర్భంగా జూన్ 10వ తేదీన రీ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రీసెంట్ టైంలో రీ రిలీజ్ అయిన చాలా సినిమాలకు మంచి ప్రేక్షకాదరణ లభించింది. మరి సమరసింహారెడ్డి లాంటి మాస్ ఎంటర్టైనర్ కి ప్రేక్షకుల నుండి ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి.

# 'వీర'గా కనిపించనున్న రామ్ పోతినేని




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన తదుపరి చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా విడుదల చేశారు. ప్రస్తుతం ఈ సినిమాకు టైటిల్ ఖరారు కాకపోవడంతో 'రాపో23' అనే వర్కింగ్ టైటిల్‌తో మూవీని ప్రకటించారు. ఈ చిత్రానికి కథను స్వయంగా రామ్ పోతినేని అందించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను కూడా చేపట్టనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని కృష్ణ పోతినేని నిర్మించనుండగా, 2026 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాలో రామ్ 'వీర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు మూవీ టీమ్ అధికారికంగా వెల్లడించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో రామ్ వెనుక భాగం మాత్రమే కనిపించేలా డిజైన్ చేయడం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. దీంతో త్వరలోనే ఫస్ట్ లుక్ పోస్టర్‌కు సంబంధించిన మరో అప్డేట్‌ను మేకర్స్ విడుదల చేసే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# శర్వానంద్ జోడీగా?



ఇటీవల విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో చక్కటి అభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది మాజీ మిస్ ఇండియా మానస వారణాసి. ఈ సినిమా విజయంతో ఈ భామకు తెలుగులో భారీ ఆఫర్లొస్తున్నట్లు వినికిడి. తాజా సమాచారం ప్రకారం శర్వానంద్‌తో కలిసి ఆమె ఓ చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. శర్వానంద్ కథానాయకుడిగా శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్' పేరుతో ఓ రొమాంటిక్ కామెడీ చిత్రం తెరకెక్కుతున్నది. ఈ సినిమాలో కథానాయికగా మానస వారణాసిని కంఫర్మ్ చేసినట్లు తెలిసింది.

ఈ సినిమాలోని కథానాయిక పాత్ర కోసం అనంతిక సనీల్‌కుమార్, రుక్మిణి వసంత్, మమితాబైజు పేర్లు మొన్నటివరకూ వినిపించాయి. చిత్రబృందం చివరకు మానస వారణాసి వైపే మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది.

# సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 124 | ఆదివారం | 17-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## సినిమాల్లో ఆర్భాటాలకు బ్రేక్ వేయాలి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న తరుణంలో భారతీయ సినీ పరిశ్రమ కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని విశ్వనటుడు కమల్ హాసన్ సూచించారు. సినిమా నిర్మాణంలో అనవసరమైన ఆర్భాటాలు తగ్గించి, ఖర్చుల విషయంలో మరింత క్రమశిక్షణ పాటించాలని కోరుతూ ఆయన ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన ధరలు, రవాణా వ్యయాలు, వాణిజ్య రంగంలో నెలకొంటున్న ఒత్తిడి ప్రభావం భారతదేశంపైనా పడుతోందని కమల్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సినిమా నిర్మాణ వ్యయాలు పెరిగిన పరిస్థితుల్లో, తాజా ప్రపంచ పరిణామాలు మరింత భారం మోపే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభావం కేవలం నిర్మాతలకే పరిమితం కాకుండా, ప్రేక్షకుల వినోద ఖర్చులపై కూడా ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు.

సినీ పరిశ్రమలో ఖర్చులు తగ్గించే పేరుతో క్షేత్రస్థాయి కార్మికులపై భారం వేయకూడదని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల వేతనాలు, భద్రత, ఆహారం, వసతి, రవాణా వంటి ప్రాథమిక అంశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించరాదన్నారు. సినిమా కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి నాణ్యతను పెంచేదిగా ఉండాలని, కేవలం పైపై హంగుల కోసం కాకూడదని సూచించారు. సినిమా నిర్మాణంలో అనవసర ఖర్చులు, భారీ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు, షూటింగ్ ఆలస్యాలు, విదేశీ ప్రయాణాలపై కూడా కమల్ స్పందించారు. ప్రతి ప్రేమకథ విదేశాల్లోనే చిత్రీకరించాల్సిన అవసరం లేదని, దేశంలోనే అద్భుతమైన లోకేషన్లు, ప్రతిభ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. భారతీయ వనరులు, స్థానిక ప్రతిభపై మరింత నమ్మకం పెరగాలని పిలుపునిచ్చారు.



అలాగే షూటింగ్‌లకు ఖచ్చితమైన షెడ్యూల్స్, సమయపాలన ఉండాలని, సెట్స్‌లో ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన నిర్మాణ విధానాలను అవలంబించాలని సూచించారు. వాడిన మెటీరియల్స్‌ను తిరిగి ఉపయోగించడం వంటి చర్యలపై కూడా దృష్టి పెట్టాలని చెప్పారు. భారీ బడ్జెట్‌ను మాత్రమే సినిమా స్థాయిగా భావించడం సరైన పద్ధతి కాదని కమల్ అభిప్రాయపడ్డారు. భారతీయ సినీ చరిత్రలో ఎన్నో గొప్ప సినిమాలు భారీ ఖర్చులతో కాకుండా, బలమైన కథ, క్రమశిక్షణతో రూపొందాయని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిర్మాతలు, దర్శకులు, నటులు, స్టూడియోలు, డిస్ట్రిబ్యూటర్లు, ఓటీటీ సంస్థలు, యూనియన్లు కలిసి పరిశ్రమ భవిష్యత్తుపై చర్చించాలని కమల్ హాసన్ సూచించారు. నేటి నిర్ణయాలే రేపటి సినిమా భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## పెద్ది ప్రమోషన్స్‌కు దూరంగా జాన్వీ!


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో వస్తున్న భారీ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 4న థియేటర్లలోకి రాబోతోంది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' అనే పాత్రలో నటిస్తుంది. ఈ పాత్ర కోసం జాన్వీ తానే స్వయంగా విజయనగరం యాసలో డబ్బింగ్ చెబుతోందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త వైరల్‌గా మారింది. పెద్ది ప్రమోషన్స్‌కు జాన్వీ దూరంగా ఉంటుందనే వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సినిమాలో ఆమె పాత్రకు పెద్ద ప్రాధాన్యం లేదని టాక్. ఈ పాన్ ఇండియా మూవీ జాన్వీ కెరీర్‌కు కీలకం కానుంది. హిట్ అయితే మరిన్ని తెలుగు అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉండగా.. ఇలాంటి సమయంలో ప్రమోషన్స్‌కు దూరంగా ఉండటం జాన్వీకి మైనస్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు శర్మ, సాయి కుమార్, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.



## వ్యూస్ కోసం దిగజారొద్దు

ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు మీడియా ప్రతినిధులు అడిగిన కొన్ని ప్రశ్నలపై ప్రముఖ నటి మాళవిక మోహనన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నిన్న తాను ఒక కార్యక్రమానికి హాజరయ్యానని, తమిళనాడు మీడియా మరియు జర్నలిస్టుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉన్నప్పటికీ, అక్కడ జరిగిన సంఘటన తనను బాధించిందని ఆమె పేర్కొన్నారు. నిన్నటి ఈవెంట్‌లో ఒకరిద్దరు రిపోర్టర్లు పదే పదే చాలా అసభ్యకరమైన, అనవసరమైన ప్రశ్నలు అడిగారని, కేవలం వ్యూస్, పాపులారిటీ కోసమే వారు అలా ప్రవర్తించారని ఆమె మండిపడ్డారు.

దళపతి విజయ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తనకు గత ఏడేళ్లుగా మంచి పరిచయం ఉందని మరియు ఆయనపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విజయ్‌ని తన మంచి స్నేహితుడిగా భావించడానికి తాను ఎప్పుడూ గర్వపడతానని, ఒక నటుడిగా మరియు వ్యక్తిగా ఆయన సాధించిన ఎదుగుదలను, అద్భుతమైన ప్రయాణాన్ని పక్కనుండి చూడటం ఒక గొప్ప అనుభూతి అని ఆమె వివరించారు. భవిష్యత్తులో జరిగే ప్రెస్ మీట్‌లలో లేదా మీడియా సమావేశాలలో సెలబ్రిటీలను గౌరవిస్తూ, మర్యాదపూర్వకంగా ప్రశ్నలు అడగాలని, అది అందరికీ మంచిదని ఆమె కోరారు.



## ఊహించని కాంబినేషన్?



ఊహించని క్రేజీ కాంబినేషన్స్ సెట్ అవుతూవుండటం ఇండస్ట్రీలో కామన్. తాజాగా అగ్ర హీరో విజయ్ దేవరకొండ, 'బేబీ' దర్శకుడు సాయిరాజేష్ కాంబినేషన్‌లో సినిమా రానున్నదంటూ ఓ వార్త ఫిల్మ్ వర్గాల్లో బాగా వినిపిస్తున్నది. యువతలో విజయ్ దేవరకొండకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

ఇక 'బేబీ' సినిమాలో ప్రజెంట్ జనరేషన్ ఎమోషన్స్‌ని దగ్గరగా చూపించి యూత్‌కి బాగా చేరువయ్యారు సాయిరాజేశ్. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటే అంచనాలు ఓ స్థాయిలో ఉంటాయి. మరి విజయ్ దేవరకొండతో చేయబోయే సినిమాకు సాయిరాజేష్ ఏ తరహా కథను ఎంచుకున్నారో తెలియాల్సివుంది. మైత్రీమూవీమేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశాలున్నాయంటూ ప్రచారం జరుగుతున్నది.

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 124 | ఆదివారం | 17-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# బాక్సాఫీసు షేక్ అవడం ఖాయం



టాలీవుడ్ డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, కోలీవుడ్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్'. పూరి జగన్నాథ్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ యాక్టింగ్‌తో రాబోతున్న ఈ సినిమాపై అటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో మాలీవుడ్ బ్యూటీ సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటి టబు, కన్నడ నటుడు దునియా విజయ్, బ్రహ్మాజీ, వీటీవీ గణేష్, విష్ణు రెడ్డి కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై చార్మీ కౌర్, పూరి జగన్నాథ్, జెబి నారాయణరావు కొండోల్ల కలిసి ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర యూనిట్ పంచుకుంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్, రీ రికార్డింగ్ పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వస్తోందని, త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు పూరి, రామీ మ్యూజిక్ కలయికలో ఒక సంచలనాత్మక సంగీత అనుభూతిని అందించబోతున్నట్లు చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే సిద్ధమైన ట్యూన్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తాయని నమ్మకంగా చెబుతున్నారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు బాక్సాఫీసు షేక్ అవడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు. అలాగే విజయ్ సేతుపతిని పూరి జగన్నాథ్ తన స్టైల్‌లో ఎలా చూపించబోతున్నారనే క్యూరియాసిటీ పెరిగిపోయింది.




# 'గౌతమ్ నంద' రీ-రిలీజ్

గోపీచంద్ హీరోగా హన్సిక, క్యాథరిన్ హీరోయిన్లుగా రూపొందిన గౌతమ్ నంద చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని శ్రీ బాలాజీ సినీ మీడియా పతాకంపై భగవాన్, పుల్లారావు నిర్మించారు. 2017లో విడుదలైన ఈ సినిమా ఆ సమయంలో బాక్సాఫీస్ దగ్గర పెద్ద స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేకపోయింది. కానీ ఆ తర్వాత ఈ చిత్రానికి మంచి ప్రేక్షకాదరణ దక్కింది. ఈ మధ్యకాలంలో తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన అనేక చిత్రాలు రీ-రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో కొన్ని సినిమాలు మొదటి రిలీజ్‌లో బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్ అయినా కూడా రీ-రిలీజ్‌లో మంచి రెస్పాన్స్‌ను రాబడుతున్నాయి. ఇకపోతే గౌతమ్ నంద చిత్రాన్ని మరికొన్ని రోజుల్లోనే రీ-రిలీజ్ చేయనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను కూడా మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని జూన్ 19న పెద్ద ఎత్తున రీ-రిలీజ్ చేయనున్నట్లు వారు ప్రకటించారు. మొదటి విడుదలలో ప్రేక్షకాదరణ పొందడంలో విఫలమైన ఈ చిత్రం, రీ-రిలీజ్‌లో ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తుందో చూడాలి.



## డైలాగులు లేకుండా నటించడమే

# అతి పెద్ద సవాల్

కన్నడ యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇప్పుడు సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. 'సప్తసాగరాలు దాటి' అనే డబ్బింగ్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి తన సహజమైన నటనతో అనతికాలంలోనే భారీ పాపులారిటీ సంపాదించుకుంది. ఇక 'కాంతార' సినిమా సక్సెస్‌తో ఈమె క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. ప్రస్తుతం రుక్మిణి చేతిలో వరుసగా స్టార్ హీరోల సినిమాలు ఉన్నాయి. ఈక్రమంలో.. తాజాగా రుక్మిణి సినిమా రంగం, మోడలింగ్ మధ్య ఉన్న తేడా గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో పంచ్ డైలాగులు చెప్పడం, యాక్షన్ సీక్వెన్స్‌లలో నటించడం వంటివి కొంతవరకు మేనేజ్ చేయవచ్చని ఆమె అభిప్రాయపడింది. కథా నేపథ్యం, సంభాషణలు నటనకు తోడ్పడతాయని తెలిపింది.

కానీ మోడలింగ్ రంగం అలా కాదని, అక్కడ ఒక్క మాట కూడా మాట్లాడకుండా.. భావాలను, అభినయాన్ని పండించాల్సి ఉంటుందని చెప్పింది. ఏమీ మాట్లాడకుండా కెమెరా ముందు భావాలను పండించడమే ఒక మోడల్‌కు అతిపెద్ద సవాల్ అని ఆమె పేర్కొంది. సినిమా రంగంలో తానూ ప్రస్తుతం ఇదే విషయాన్ని నేర్చుకుంటున్నానని రుక్మిణి వెల్లడించింది. కేవలం డైలాగుల మీద ఆధారపడకుండా, తన అభినయంతో ప్రేక్షకులను ఎలా మెప్పించాలో ప్రాక్టీస్ చేస్తున్నానని ఆమె చెప్పిన తీరును నెటిజన్లు అభినందిస్తున్నారు... కాగా.. రుక్మిణి వసంత్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ అమ్మడు కన్నడ రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీనితో పాటు, తెలుగులో మోస్ట్ అవేటెడ్ ఫిలిం అయిన ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో రూపొందుతున్నాయి.

# 'ఓజీ2' స్క్రిప్ట్‌పై సుజీత్ ఫోకస్!

'రన్ రాజా రన్'తో తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, 'సాహో' తో నేషనల్ వైడ్ గుర్తింపు తెచ్చుకున్నా యంగ్ డైరెక్టర్ సుజిత్.. రీసెంట్‌గా ఓజి తో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించాడు. ఈ మూవీ తర్వాత నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. 'బ్లడీ రోమియో' అనే టైటిల్ కూడా ఫిక్స్ చెయ్యగా.. ఇప్పుడు ఈ చిత్రం వాయిదా పడినట్లు టాక్. దాదాపు 120 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ స్టార్ట్ అయ్యేందుకు టైమ్ పట్టనున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా.. నాని డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో, సుజిత్ తన సమయాన్ని వృథా చేసుకుండా ఇప్పుడు తన ఫోకస్‌ను ఓజీ 2పై పెట్టాడట. ఈ క్రమంలోనే ఓజి2 స్క్రిప్ట్ వర్క్ కూడా చేస్తున్నారట సుజిత్. దీంతో నాని చిత్రం తర్వాత ఓజీ2 నే ఉండొచ్చనే టాక్ ఫిలిమ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తుంది. దీంతో ప్రజెంట్ ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్ కావడంతో ఫుల్ ఖుష్ అవుతున్నారు ఫ్యాన్స్.

